Namasthe Telangana    Dt- 12/09/17.



చరిత్రకు, ఆధునికతకు నిలయమైన హైదరాబాద్ నగరానికి త్వరలో మరో ప్రత్యేక ఆకర్షణ జత కానున్నది. రాచరిక పాలన జ్ఞాపకాలు.. 21వ శతాబ్దపు మెరుపుల మధ్య త్వరలో 'మెట్రో' మణిహారం చేరనున్నది. చరిత్రను గుర్తుకు తెచ్చేలా ప్యాలెస్‌లను పోలిఉండే స్టేషన్లు.. ఒకే పిల్లర్‌పై అత్యాధునిక టెక్నాలజీతో రెండు వరుసల్లో నిర్మించిన ట్రాక్‌పై నవంబర్ నుంచి మెట్రోరైలు పరుగులు పెట్టనున్నది. చరిత్ర గుర్తులను.. ఐటీ కారిడార్‌ను కలుపుతూ రెండు తరాల మధ్య వారధిగా నిలువనున్నది. మొదటి దశగా నాగోల్ నుంచి మియాపూర్ వరకు 30 కి.మీల మేర ఆపరేషన్స్‌కు సిద్ధం చేయడంలో భాగంగా ట్రయల్ రన్స్ నిర్వహిస్తున్నారు. కూకట్‌పల్లి సమీపంలోని వివేకానందనగర్‌లో రెండు మెట్రో రైళ్లు పరుగులు పెడుతూ ఇలా కనిపించాయి.